# ఉత్తరాలు

## కొడవంటి కాశీపతిరావు

ంయతో చెడ్డ చికాగ్గా ఉంది రామ్మూర్తికి లోకంలో తను ఒక్కర్తె మాత్రమే మ్మూర్తికి ఉత్తరాలు రాయాలంటుంది. ఠకుల వెల్లువలాంటి అభిమానాన్ని సంకు ంగా పీకించి ఆనకట్ట కట్టెయ్యమంటుంది. ు విజయకు చెప్పలేడు. అటు పాఠకులకు ాబు ఇవ్వలేడు. అలాంటి సంకటస్థితిలో ిపోయేడు రామ్మూర్తి.

అసలు సంగతేమిటంటే రామ్మూర్తి ఒక యిత. కథలతో, సీరియల్సుతో పత్రికా ఠకులని ఉర్రూత లూగిస్తున్న ప్రవర్ధమాన యిత అప్పటికి పత్రికా పాఠకుల్లో అధిక ఖ్యాకులయిన కాలేజి అమ్మాయిలు, అబ్బా ల అభిమానాన్ని పొందేడు.

మరలాంటప్పుడు రామ్మూర్తికి అభిమానుల రనుండి వచ్చే ఉత్తరాలు రోజుకి పదికి కుండా ఉండేవంటే నమ్మాలి మీరు. ుతే అవన్నీ ఒక ఎత్తు. విజయ అనే మ్మాయి రాసిన ఉత్తరం ఒకఎత్తు. ఉత్తరం రాంశం ఏమీలేదు. కాని కొసమెరుపులా ట్లు మీ 'విజయ' అన్నది కళ్ళు బైర్లు మ్మించింది రామ్మూర్తిని.

దాంతో విజయా రామ్మూరుల ఉత్తరాయ ం సాగింది. సాగిసాగి పోస్టుబేగునుండి పోస్టు క్సుకు సాగి, పోస్టుబాక్సునుండి వాళ్ళవాళ్ళ ళ్ళ పక్కనే పోస్టాఫీసులు పెట్టాల్సినంత కూ సాగింది. కథలగూర్చి మొదట ఉత్త లు సాగేవి. తర్వాత నవలలు, సీరియల్సు రించి సాగేవి. ఆ తర్వాత ఉత్తరాలే సీరి ల్సుగా సాగేయి. ఇంక ఏవీ లేక ఒక క్కనుండి ఆతీనులాంటి ప్రేమగురులూ రోపక్కనుండి పెదవుల బొమ్మలాంటి ముద్దు ర్తులూ సాగి చివరకు పాఠకులకూ, పత్రికాధిపతులకూ, చెప్పకేవీ, పోస్టలు డిపార్టుమెంటుకూ కృతజ్ఞతంతో పెళ్ళి జరిగింది.

అక్కడితో ఆగిపోయినా బాగుణ్ణు. కాని అక్కడే మొదలయ్యింది రామ్మూర్తి బాధ. రెండుమూడేళ్ళు ఆయన కథలూ, నవలలూ ఫెయిర్‌చేసి పెట్టేది. సంపాదకులకు ఉత్తరాలు రాసిపెట్టేది. అయిడియాలిచ్చేది, సూచనలిచ్చేది, అ తవరకూ బాగానే వుంది.

పాఠకులు, పాఠకురాండ్రనుండి వచ్చే ఉత్తరాలదగ్గరకు వచ్చేసరికి వచ్చింది పేచీ.

"ఎంతమంది ఉత్తరాలు రాస్తే అందరికీ జవాబివ్వాలా?" అంటుంది విజయ.

"మరి వాళ్ళ అభిమానానికి కృతజ్ఞత అయినా చూపుకోవద్దా?" అంటాడు రామ్మూర్తి.

"ఆ కృతజ్ఞతకి పోస్టేజి ఎంత అవుతుందో ఏవైనా ఆలోచించేరా? మీ నవలల పారితోషికమంతా దీనికే పోస్తే రేపొద్దున్న పిల్లలు పుడతారు. . వాళ్ళకి చదువులూ... పెళ్ళిళ్ళూ...పురుళ్ళూ..." అంటూ మొదలెడుతుంది విజయ.

"అబ్బబ్బా...విజయా...ఆపు...నన్నభిమానించే పాఠకులను నేనెలా వదులుకునేది? దూరం చేసుకునేది?"

"వదులుకోవాలి."

"వదులుకోలేను."

"కాకపోతే...వచ్చిన ఉత్తరాలన్నీ పొయ్యిలో పెట్టి కాఫీ కాస్తాను." ఆ కాఫీ మీచేతనే తాపిస్తాను తాగకపోతే నామీదొట్టే .."

ఒట్లు సెంటిమెంటుకు ఎంతటి రచయితైనా తల వంచాల్సిందేకదా!

ఇకపోతే...

# రెమ్మల కధ

నలుగురిలో వున్నప్పుడు ఒంటరిగా
కనిపిస్తావ్
ఒంటరిగా నినుచూస్తే నలుగురివీ
అనిపిస్తావ్
కవిరాజా
ఎటో ఎటో చూస్తున్నావ్
ఏవేవేవిటది రాస్తున్నావ్ ?
అధికారం విస్తరిలో
అన్యాయం భోంచేసే
బాబుల కధ, జేబుల కధ-
కాపుంచిన కంచెలచే
మానాలు మేసేయబడ్డ
కొమ్మల కధ, రెమ్మల కధ,
నుదుటిమీది కన్నువిప్పి చూస్తున్నా
గుండెల్లో గోరుముంచి రాస్తున్నా !

— రాజు

"నువ్వు నా భార్యవయ్యేది ఉత్తరాల ద్వారానే కదా.. ఆ ఉత్తరాలను ఎందుకంత ద్వేషిస్తున్నావ్..." అని అడిగితే

"రైటే. ఆ ఉత్తరాలే మనల్ని కలిపేయి. మళ్ళీ ఉత్తరాలద్వారా మరో పాఠకురాలు ఆశీస్సులు పంపి మీ ప్రేమను పంచుకో జూస్తే నే భరించలేనండీ..." అని భోరున ఏడుస్తుంది విజయ.

డైలాగులు రాసే రచయిత తనమీదనే ఓ యమడైలాగు విసరబడితే చిత్తు కాక పోతాడా?

ఈ పేచీలు పడలేక పడలేక ఇద్దరూ రాజీకి వచ్చేరు. రామ్మూర్తి పాఠకులనుండి వచ్చే ఉత్తరాలు వదులుకోలేడు. విజయ రామ్మూర్తిని వదులుకోలేదు. అంచేత పాఠకుల ఉత్తరాలన్నీ విజయే చదువుతూ వాని సారాంశం అంతా తనే ఒక ఉత్తరరూపంలో వ్రాసి రామ్మూర్తి టేబిలుమీద పెడుతుంది. దానికి అతను జవాబు రాసినా ఆమె చూస్తుంది. ఇష్టం లేకపోతే రాయనూ పోవచ్చు. రాసిన ఉత్తరానికి కాపీలు తీసి జవాబులు పంపుతుంది విజయ.

మొదటిరోజే టేబిల మీద ఉత్తరం ఉంది.

"మీ కధలన్నీ సేకరించి ఒకటికి పదిసార్లు చదివేను. అన్నిసార్లు చదవడంలో ఓ విషయం గోచరించింది. అన్నీ ఒకే మూసలో పోసినట్టున్నాయి. ఓ అమ్మాయీ ఓ అబ్బాయీ లేక రెండూ ఒకటి, లేదా ఒకటి రెండూ.... ప్రేమా . రెండు మూడింట్లో తప్పించి ఆపైన త్యాగాలూ, మోడువారిన జీవితాలతో హృదయ విదారకమైన ముగింపుతో చెప్పొద్దూ అద్భుతంగా ఉన్నాయి. మీరూ రచయిత్రులకేమీ తీసిపోరని వీటిమూలంగా గ్రహించేను.

ఇటువంటి కధలవల్ల మీరేం సాధించదలుచుకున్నారు ? ఎందుకు ఇటువంటివి పుంఖాన పుంఖాలుగా రాసేస్తున్నారు? ఎవరి కోసం రాస్తున్నారు? మీరు రాసేది పత్రికల వాళ్ళిచ్చే పారితోషిక కోసం. పాఠకులలో పాపులారిటీకోసం. అవార్డులకోసం. అమ్మాయిలకోసం. వాళ్ళు రాసే ఉత్తరాల కోసం. కాదనండి దమ్ముంటే.

ఒక్క విషయం. ప్రేమలూ, త్యాగాలూ, సెంటిమెంట్లూ బ్రతుక్కి అన్నం పెట్టవని కొన్నాళ్ళు పోయేసరికి నాలాగా అమ్మాయిలందరూ తెలుసుకుంటారు, మీరు తెలుసుకోలేక పోయినా. జనంమీద మత్తుమందు చల్లి అజ్ఞానంలో వుంచి పేరూ, డబ్బూ గడిస్తూ, స్టేజీల మీద నిజాయితీ ఉపన్యాసాలు వల్లించే మీలాంటి రచయితలని అసహ్యించుకుంటారు.

........"

మరి చదవలేకపోయాడు రామ్మూర్తి. తర్వాత మరెప్పుడూ ఏ ఉత్తరాలు కూడా చదవలేదు. జవాబులు రాయలేదు. ✻